# వార్తలు @

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

మే 2020

LVPEI
So that all may see
L V Prasad Eye Institute

ఈ సంక్షోభ పరిస్థితులలో, మా రోగులకు సురక్షితమైన మరియు సమర్థవంతమైన సంరక్షణ అందించడానికి సరికొత్త మార్గాలను మేము నిరంతరం ఆవిష్కరిస్తున్నాము. ఇటీవలికాలంలో మేము ప్రారంభించిన ఆన్-లైన్ టెలీ-కన్సల్టేషన్ మా రోగులు తమ ఇంటినుంచి సురక్షితంగా మా డాక్టర్లతో సంప్రదించడానికి వీలుకల్పిస్తున్నది. అదనంగా, మా సాధారణ సేవలను ఒక దశలవారీ పద్ధతిలో ప్రారంభించడానికికూడా ప్రయత్నాలు ప్రారంభించాము. మా రోగుల మరియు సిబ్బంది భద్రత మాకు చాలా ముఖ్యం. అందుకని, కొత్త ఎస్ఓపీలు (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్) రూపొందించబడుతున్నాయి. బృందంలోని సభ్యులందరికీ అవసరమైన శిక్షణ ఇవ్వబడుతున్నది.



## Baby from Kerala treated for cancer at LVPEI

Power of social media and joint effort of Kerala and Telangana governments came to her rescue

SPCIAL CORRESPONDENT
HYDERABAD

The power of social media and the joint effort of Kerala and Telangana governments as well as many other committed healthcare workers and organisations ensured that baby Anvitha got her timely chemotherapy treatment for retinoblastoma at the L.V. Prasad Eye Institute here on Wednesday.

The baby, aged one year and nine months, hailing from Alappuzha, has been suffering from the life-threatening eye cancer and has been taking treatment at the institute. She was due for next cycle of intra-arterial chemotherapy when the lockdown happened.

Her parents, Vineeth Vijayan, an electrician, and Gopika, were worried about travel to Hyderabad as patients like their daughter should not miss or even delay a single chemo cycle. It was then that Mr. Vineeth took to social media and appealed for help. "Help came from so many quarters that I was overwhelmed. My wife received a call from Health Minister K.K. Shailaja within a day of posting in the Facebook. She enquired about the baby's health and made arrangements, including permissions for our travel to Hyderabad and back by an ambulance with two drivers," he said.

Baby Anvitha with her parents. ▪ARRANGEMENT

**'CM enquired'**

Mr. Vineeth had come to know later that Kerala Chief Minister Pinarayi Vijayan himself had entrusted the task to Ms. Shailaja on getting to know of the baby's health condition

Anvitha and her parents reached Hyderabad on Tuesday and the baby successfully underwent the treatment. "We were anxious because missing the treatment cycle would have put our daughter's life in danger. She is much better now and I want to thank each and every person who helped us," said a grateful Mr. Vineeth.

LVPEI's head of eye cancer services Swathi Kaliki, under whose care Anvitha is, said there were good chances of the baby's eyesight to be saved as her condition was improving.

"Patients undergoing cancer treatment need close monitoring and it is critical to attend all the follow-ups. It is commendable on the part of the parents not to have given up hope because of the lockdown and on the part of several people rushing to their help," she said.

Anvitha is getting treatment free of cost at the institute.

చూపుకు మరియు ప్రాణానికి ముప్పు కలిగించే రెటినోబ్లాస్టోమా కంటి కాన్సరుతో బాధపడుతున్న, కేరళకు చెందిన బేబీ అన్విత లాక్ డౌన్ మధ్యలో ఎల్విపిఇఐలో సకాలంలో ఉచితంగా చికిత్సను పొందగలిగింది. “అన్విత మరియు ఆమె కుటుంబానికి సహాయపడటానికి వివిధ వ్యక్తులు, సంస్థలు మరియు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు కలిసిరావడం ఎంతో శ్లాఘనీయం. అంతే శ్లాఘనీయం తమ పాప చికిత్స పట్ల ఆమె తల్లితండ్రుల నిబద్ధత. వారు లాక్ డౌన్ కారణంగా ఆమె చికిత్సను ఆలస్యం చెయ్యనివ్వలేదు. కాన్సర్ చికిత్స పొందే రోగుల ఆరోగ్యాన్ని నిశితంగా పర్యవేక్షించడం అవసరం. తమ ఫాలో-అప్‌లకు హాజరు కావడం చాలా క్లిష్టం. అన్విత ఇంతకుముందుకన్నా చాలా మెరుగుగా ఉన్నది. క్రమబద్ధమైన వైద్య సంరక్షణతో ఆమె రెండు కళ్ళూ మరియు చూపు రక్షించగల అవకాశాలు బాగా ఉన్నాయి,” అన్నారు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ నేత్ర కాన్సర్ సేవల అధిపతి డా స్వాతి కలికి.

More | Media

## వార్తలు



టైటాన్ కంపెనీ లిమిటెడ్ మరియు ఇతర వ్యక్తిగత దాతల సౌజన్యంతో డాక్టర్లకు మరియు ఫ్రంట్-లైన్ సిబ్బందికొరకు 4900 కు పైగా తక్కువ ధరగల, దేశీయ ఓఎస్ విజర్లను (పూర్తి ముఖానికి రక్షణ పరికరం) తయారుచేసాము. సంస్థలో ఉపయోగానికి అదనంగా, వాటిని మేము ఆసుపత్రులు మరియు పోలీసుతో సహా 20కు పైగా ప్రభుత్వ మరియు ప్రజా సంస్థలకు పంపిణీ చేసాముకూడా.

More | Media

కోవిడ్ 19 వ్యాప్తితో, ఎంఎఫ్ఐ ఇంటర్నేషనల్, ఎల్విపిఇఐ, మెడికల్ సెంటర్ ఆఫ్ అమెరికాస్ ఫౌండేషన్, మాస్సచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటి) మరియు లాటిన్ అమెరికాలోని ఇంజనియర్లను కలుపుకుని ఒక కన్సార్టియం రూపొందించబడినది. అందుబాటులో ఉండే మరియు తేలికగా కూర్చగలిగే వెంటిలేటర్లను రూపొందించడానికి ఈ కన్సార్టియంకు ఎల్విపిఇఐ బృందం సాంకేతిక నైపుణ్యాన్ని అందజేస్తున్నది. వెంటిలేటర్ ప్రస్తుతం పరీక్షా దశలో ఉన్నది

More



దృష్టి హాని మరియు అంధత్వం ఉన్నవారికి మరియు వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్, ఆన్‌లైన్ విద్య మొదలైన రీతులలో మేము పునరావాస సేవలను అందించడం కొనసాగిస్తున్నాము. మా వివిధ దాతల మద్దతుతో, అవసరమున్నవారికి వైద్య సంరక్షణతోసహా వారి రోజువారీ ఖర్చులకొరకు ఆర్థిక సహాయాన్నికూడా అందజేస్తున్నాము. వివిధ కార్యక్రమాలద్వారా ఇప్పటివరకూ 200 + వ్యక్తులకు మద్దతు ఇవ్వబడింది.

More



ప్రస్తుతం అందజేస్తున్న అత్యవసర సంరక్షణకు అదనంగా, మా ఆర్వోపి బృందం అపరిణత శిశువుల కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించడానికి నగరంలోని ఆసుపత్రులలోని ఎన్ఐసియులను సందర్శించడం కొనసాగిస్తున్నారు. నిర్ధారణచేసి, సరైన సమయానికి చికిత్స చేయకపోతే శాశ్వతంగా దృష్టి పోవడానికి దారితీయగల స్థితి అయిన ఆర్వోపీ (రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ)కొరకు వారికి పరీక్ష చేస్తున్నారు. అత్యంత ప్రమాదకర కోవిడ్-19 స్థితిని దృష్టిలో ఉంచుకుని, ఆర్వోపి పరీక్షకొరకు ప్రత్యేక నిబంధనలు ఏర్పాటు చేయబడ్డాయి.

More

## పురస్కారాలు మరియు గౌరవాలు

- **డా రష్మి కృష్ణమూర్తి:** 2020 ఎఎస్‌సిఆర్ఎస్ (అమెరికన్ సొసైటీ ఆఫ్ కాటరాక్ట్ అండ్ రిఫ్రాక్టివ్ సర్జరీ) ఫిలిం ఫెస్టివల్ రన్నర్-అప్ పురస్కారాన్ని గెలుచుకున్నారు.

More

- **డా భవాని ఎస్ కౌతారపు:** ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ (ఐసిఎంఆర్) గ్రాంట్ మంజూరు

More

- **డా పొన్నారి గొట్టిపాటి:** ఐఆర్ఎంఐ (ఇండియా రిసెర్చ్ మేనేజ్‌మెంట్ ఇనీషియేటివ్) డిబిటి వెల్కం ఇండియా అలియాన్స్ సంస్థాగత గ్రాంట్

More

## శిక్షణ

ఆర్వోపి (రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ) వెబినార్‌లో ఎల్విపిఇఐ వ్యవస్థలోని రెసిడెంట్లు, ఒడిషా ఆర్వోపి బృందం, భారతదేశం మరియు నైజీరియా, బాంగ్లాదేశ్ మరియు ఇండోనేసియాతో సహా విదేశాలనుంచి విట్రియోరెటినల్ నిపుణులు పాల్గొన్నారు. నవజాత శిశువులలో సురక్షితమైన మరియు సమర్థవంతమైన ఆర్వోపి పరీక్షపై మరియు వారికి అత్యుత్తమ సంరక్షణ అందించడంపై ఇది దృష్టి కేంద్రీకరించింది.

More



మేము ఈ సమయాన్ని మా అంతర్గత నైపుణ్యాల అభివృద్ధికొరకు అనుకూలంగా ఉపయోగిస్తున్నాము. వివిధ ఆన్‌లైన్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. సమర్థవంతమైన ప్రెజెంటేషన్లు చేయడంపై నిర్వహించిన అటువంటి ఒక శిక్షణా కార్యక్రమంలో వ్యవస్థ అంతటిలోని 494 పైగా ఉద్యోగులు పాల్గొన్నారు.

More

“నేను రాత్రి ఎమర్జెన్సీ డ్యూటీలో ఉన్నప్పుడు ఒక 45 ఏళ్ల పెద్దమనిషి ఉన్నట్లుండి చూపు పోయిందనే సమస్యతో మావద్దకు వచ్చారు. ఆయనకు నొప్పి లేదు, కంటికి గాయమేదీ అవలేదు, కానీ ఆయనకు మధుమేహం ఉన్నది. ఆయనకి అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్ కూడా ఉన్నాయి. ఆయన కేంద్రీయ రెటినా సంబంధిత ఆర్టరీలో ఒక బ్లాకేజీ ఉన్నదనే నా అనుమానాన్ని ఒక వివరమైన పరీక్ష నిర్ధారించింది. (ఈ వ్యాధిని సెంట్రల్ రెటినల్ ఆర్టరీ అక్కల్షన్ – సిఆర్ఎవో అంటారు. ఇది 100,000 మందిలో 1-2 కి వస్తుంది). నేను వెంటనే కంటి మర్దనం మొదలుపెట్టాను. అదే సమయంలో రెటీనా ఆన్-కాల్ ఇన్-ఛార్జిని సహాయానికి పిలిచాను. రోగికి అవసరమయిన మందులు ఇచ్చాము. ఇటువంటి కేసులలో, లక్షణాలు కనబడిన నాలుగు గంటలలోపు అవసరమయిన చర్యలు తీసుకోకపోతే, అది దృష్టిని శాశ్వతంగా దెబ్బతీయవచ్చు. మరుసటి రోజు, ఆయన ఫాలో-అప్ కోసం మావద్దకు వచ్చినప్పుడు, ఆయన చూపు మెరుగుపడింది, ఆయన చదవగలుగుతున్నారు. సమయానికి సరైన చికిత్సతో ఆయన చూపును రక్షించగలిగామని తెలియడం నాకెంతో తృప్తిని, సంతోషాన్ని కలుగజేసింది. నిజంగా మన విలువలాగా – అందరూ చూడగలిగే విధంగా!”

**డా తన్వి మదియా** (ఫెల్లో)
ఎల్విపిఇఐ, హైదరాబాద్

*Our Support in April and March*

మార్చి మరియు ఏప్రెల్ నెలలలో మా మద్దతు
2 కోట్ల 84 లక్షలమందికి సేవ చేసాము. అందులో 50% సంరక్షణ క్లిషతతో సంబంధంలేకుండా పూర్తిగా ఉచితం.

Your support will help us reach many more in need.

Make a donation — Save Vision, Save Life, Save Tax